# రెండవ కొరింథీ పత్రికలో పౌలు సాహిత్యశైలి

## (Paul's Literary Style in 2nd Corinthians)

## ఉపోద్ఘాతం

2వ కొరింథీ పత్రిక కొరింథీ సంఘానికి పౌలు వ్రాసిన చివరి పత్రిక. మొదటి సారి అతడు కొరింథు నుండి వెళ్లినప్పుడు మరియు యెరూషలేములోనున్న పరిశుద్ధుల కొరకైన చందాలను పోగు చేయడానికి అతడు తిరిగి రావడానికి మధ్య అతడు వ్రాసిన నాలుగు పత్రికలను గురించి మనకు తెలుసు (అపొ. కార్య. 18:1-17; 20:2-6; 24:17; 1 కొరింథీ. 3:10). సంఘ సహవాసంలో పవిత్రతను కాపాడుకొనుటను గూర్చి తీర్పు తీర్చడం కోసం సంఘ బాధ్యతను తెలియజేయడానికి మొదటి పత్రిక వ్రాయబడింది (1 కొరింథీ. 5:12). మన గత పాఠం సాధారణంగా 1వ కొరింథీ పత్రికగా పిలువబడే అతని రెండో పత్రిక యొక్క సంక్షిప్త వర్ణన (out line)ను కలిగియుంది. వాస్తవానికి, అతడు పలు విషయాల గుండా పనిచేసియున్నాడు గనుక గ్రంథకర్త శైలిని వెంబడించడమే ముఖ్య ఉద్దేశం. పౌలు యొక్క వరుస పత్రికల ముఖ్య ఉద్దేశం ఏమిటంటే సంఘంలో ఉన్న విభజనను తొలగించడమే. అతడు తన ఉద్దేశాన్ని సంపూర్తి చేయడానికి దేవుని జ్ఞానమందలి శక్తిలో ఉన్నవారి విశ్వాస అభివృద్ధిని అధికం చేసాడు; అలాగే అతడు ఒక అపొస్తలుడనని సంఘానికి తిరిగి మరలా అభయమిచ్చాడు; ప్రేమ లేకపోతే వారేమీ కారని అతడు వారికి చెప్పాడు.

## మన గత పాఠం యొక్క సారాంశం

వారి విభజనకు మూల కారణం ఆత్మీయ ఎదుగుదల కొరత (1 కొరింథీ. 3:1). "ఒకడు -నేను పౌలు వాడను, మరియొకడు -నేను అపొల్లోవాడను, అని చెప్పినప్పుడు మీరు ప్రకృతిసంబంధులైన మనుష్యులు కారా?" (1 కొరింథీ. 3:4) అని పౌలు వ్రాశాడు. ఈ సమస్య మానవులందరికీ సాధారణమే. సంఘసభ్యులు "ముఖ్యులైన ఇతరుల" చుట్టూ విభజింపబడుతూ పైకి కన్పించే వాటిని గూర్చి అతిశయపడుతున్నారు (1 కొరింథీ. 1:11, 12; 2 కొరింథీ. 5:12). దృశ్యమైనది గతించునదైయుండగా వారు "మనుష్యుల జ్ఞానము"ను గూర్చి **అతిశయించుచుండిరి** (1 కొరింథీ. 3:21). ఇది కూడా మానవులకందరికీ సాధారణమే.

"మీరు ప్రకృతి సంబంధమైన మనుష్యులు కారా?" అనేది పౌలు లేవనెత్తిన అనేక అలంకారిక ప్రశ్నలలో ఒకటి. అతడు వారికేమి **బోధించాడో** మరియు వారేమి **విశ్వసించారో** దానికి సంబంధించి వారు **చేయుచుండిన** దానిని గూర్చి వారు ఆలోచించునట్లు సభ్యుల్ని ప్రోత్సహించడానికి అతడు ఈ పద్ధతిని ఉపయోగించాడు (1 కొరింథీ. 4:14-17). వారు తమకు తాము తీర్పు తీర్చుకోవాలని అతడు కోరాడు (1 కొరింథీ. 11:31, 32; 2 కొరింథీ. 13:5). పౌలుకు అపఖ్యాతిని కలిగించు నిమిత్తం కొంత మంది యూదా దొంగ అపొస్తలులు బలహీన సభ్యులను వాడుకోవడానికి పురికొల్పునట్లు ఆత్మీయ బలహీనత ద్వారం తెరచియుండవచ్చు (2 కొరింథీ. 11:13).

1 కొరింథీ. 6:12; 9:21; 10:23లో "అన్నిటియందు స్వాతంత్ర్యము కలదు" అనే శీర్షిక క్రింద మన ఆత్మల కొరకు పౌలు "జీవ నియమము" యొక్క సూత్రాన్ని తెలియపర్చాడు. ఎనిమిదవ అధ్యాయం నుండి పదవ అధ్యాయం వరకు ఉన్న క్రైస్తవ స్వాతంత్ర్యాన్ని గూర్చి అతని గొప్ప సంభాషణల కొరకు ఇది చెప్పబడినది. ప్రభువు నందు స్వాతంత్ర్యము పొందినవారుగా ఉన్న క్రైస్తవులకు సంబంధించి మానవాళి కివ్వబడిన మనస్సాక్షిని గూర్చి వివరించబడింది; "ప్రభువు నందు పిలువబడిన దాసుడు ప్రభువువలన స్వాతంత్ర్యము పొందినవాడు. ఆ ప్రకారమే స్వతంత్రుడై యుండి పిలువబడినవాడు క్రీస్తు దాసుడు" (1 కొరింథీ. 7:22).

చివరిగా, 12-14 అధ్యాయాలలో, ఒక మానవ శరీరాన్ని సాదృశ్యంగా వాడటం ద్వారా క్రీస్తునందున్న దేవుని సంఘాన్ని పౌలు నిర్వచించాడు. యేసు ప్రదర్శించిన ప్రేమ గుణమే క్రీస్తు శరీరం పనిచేయడానికి దేవుని జ్ఞానమైయున్నదని అతడు తర్వాత వివరించాడు. సంఘంలో విభజనకు కారణమవుతున్న తమ అతిశయాన్ని ప్రతి సభ్యునిలో ఉండే ప్రేమ ఆపుతుంది. వారి ప్రేమ యొక్క ఆత్మీయ ఎదుగుదల వారు పిల్లలవలె నుండక సమస్తమును "మర్యాదగాను క్రమముగాను" జరిగించునట్లు వారికి సహాయం చేస్తుంది (1 కొరింథీ. 14:20, 40).

## ముగించుట

పదిహేనవ అధ్యాయం, మొదటి వచనంలో, 1వ కొరింథీ పత్రికలోని మొదటి నాలుగు అధ్యాయాలలో పౌలు చెప్పిన సంగతులతో అతడు కలుపుతున్నాడు. **మొదటి పదకొండు వచనాల్లో** "నేను" అనే సర్వనామమును అతడెన్ని సార్లు ఉపయోగించాడో దయచేసి గమనించండి. "నేను" ఏమి ప్రకటించానో మరియు "నేను" ప్రకటించిన దాని గూర్చిన మూలాన్ని అతడు వారికి జ్ఞాపకం చేస్తున్నాడు. అతడు యేసు క్రీస్తు చేత కొరింథుకు పంపబడి అతనికి పరిశుద్ధాత్మ వలన ఇవ్వబడిన మర్మమైయున్న దేవుని జ్ఞానాన్ని ప్రకటించాడు. అతడొక అపొస్తలుడు; అంటే "పంపబడినవాడు." ఈ వాక్య భాగంలో చేర్చబడిన క్లుప్త సమాచారం మొదటి పద్నాలుగు అధ్యాయాలలో అంశాలను ముగించడానికి ఇది అతని విధానమై యుండవచ్చు. అదే సమయంలో, బహుశ అతడు, "క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడని ప్రకటింపబడుచుండగా మీలో కొందరు -మృతుల పునరుత్థానము లేదని యెట్లు చెప్పుచున్నారు?" (1 కొరింథీ. 15:12) అను తన తర్వాత అలంకార ప్రశ్న కోసం గ్రహీతలను సిద్ధపరుస్తూ ఉండ వచ్చును. ఈ అధ్యాయంలో మిగిలిన భాగమందు ఉన్న విషయం ఇదే.

"నా కియ్యబడిన ఉపదేశమును **మొదట మీకు** అప్పగించితిని, అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల

ప్రకారము మూడవ దినమున **లేపబడెను**" (1 కొరింథీ. 15:3, 4) అని పౌలు వ్రాశాడు. తర్వాత అతడు, "క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములోనే యున్నారు" (1 కొరింథీ. 15:17) అని వ్రాశాడు. ఒక్కసారి ఆలోచించండి-మీరు యేసు మరణమునందు విశ్వాస ముంచకపోతే ఆయన పునరుత్థానాన్ని తృణీకరిస్తారు అని అతడు సంఘానికి చెప్పుచున్నట్లు కన్పిస్తున్నాడు. "సర్పము తన కుయుక్తి చేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళత నుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను" అని 2 కొరింథీ. 11:3లో పౌలు వ్రాసాడు.

పన్నెండు మందికి, ఇతరులకు చివరిగా తనకు యేసు కన్పించిన దానిని గూర్చి కూడా అతడు చెప్పాడు. పౌలు అపొస్తలత్వము విలువైనదనుటకు, సంఘ స్థిరత్వ మునకు మరియు ఐక్యతకు అది ప్రాముఖ్యమైనది (2 కొరింథీ. 10:8; 12:12, 19). "అతిశయ కారణము వెదకువారు ఏ విషయములో అతిశయించుచున్నారో, ఆ విషయములో వారును మా వలెనే యున్నారని కనబడు నిమిత్తము వారికి కారణము దొరకకుండ కొట్టి వేయుటకు..." (2 కొరింథీ. 11:12). ఈ పదకొండు వచనాల సారాంశము పని చేయవచ్చును. పౌలును కృంగజేయుటకు ఒకవేళ "తెరవెనుక" ఒక ప్రయత్నం జరిగి యుండవచ్చును. అతడు పన్నెండు మంది అపొస్తలుల కంటె తక్కువ వాడని చూపించుటకు అది ఒక పద్ధతి (2 కొరింథీ. 11:3-6; 12:11-13).

"పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే" (1 కొరింథీ 16:1). ఈ కార్యక్రమం కోసం తీతు కొరింథీయులతో పాటు పనిచేయుచుండెను; అయినను, అపొస్తలుడైన పౌలు అధికారం గలవాడని మనకు అర్థం అవుతుంది (1 కొరింథీ. 16:1-4; 2 కొరింథీ. 8:6; 12:17).

16:5-9లో, పౌలు తన ప్రయాణ సంబంధ సంగతులను తెలియజేసాడు. ఇది 2వ కొరింథీ పత్రికలో అతడు తీసుకున్న మొదటి సమస్యాత్మక విషయానికి మూలమైంది. అకుల మరియు ప్రిస్కిల్ల వద్ద కొంత కాలం దేవుని మార్గాన్ని గూర్చి నేర్చుకున్న తర్వాత, అపొల్లో కొరింథును దర్శించాడు. ఇది పౌలు తన రెండో సువార్త ప్రయాణం చివరిలో సిరియాకు వెళ్లిన తర్వాత జరిగింది (అపొ. కార్య. 18:24-19:1). బహుశ "ప్రకృతి సంబంధులైన మనుష్యులు" అనేటటువంటి వారి సమస్యను కొరింథీ సంఘం జయించునట్లు వారికి సహాయం చేయటానికి పౌలు అతడిని తిరిగి మరలా రమ్మన్నాడు, కాని ఆ సమయంలో అపొల్లో వెళ్లలేదు (1 కొరింథీ. 16:12). ఒకవేళ అతడు గనుక వెళ్లటానికి ఇష్టపడుచుండినట్లయితే పౌలుకు ఈ పత్రికలు రాయాల్సిన అవసరం వచ్చేది కాదు. మనం కోల్పోయియుండే దైవిక జ్ఞానమంతటిని గూర్చి ఒక్కసారి ఆలోచించండి. ఈ పత్రికలలో పరిశుద్ధాత్ముని వివేకమిదే. ఆయన పత్రికల ఉద్రేకములో నేడు మన కోసం క్రైస్తవ వేదాంతాన్ని, క్రైస్తవ నైతికతలను మరియు క్రైస్తవ సాధకాన్ని పొందుపర్చాడు. ఈ రీతిగా ఇది **దైవిక సత్యం**వలె బయల్పరచబడింది.

పౌలు యొక్క చివరి పలుకులు ఊరికే ముగింపు నివ్వటానికంటే ఎక్కువ అర్థాన్నిస్తాయి. "పవిత్రమైన ముద్దు పెట్టుకొని, మీరు ఒకరికి ఒకరు వందనములు చేసికొనుడి" అనే పౌలు పత్రికలోని మాటలు సంఘాన్ని గనుక సమ్మతింపజేసి ఉంటే సంఘంలో ఉన్న వారి అనేక సమస్యలను అది పరిష్కరించియుండేది -నేడు మన సమస్యలను కూడా తీరుస్తుంది. బహుశ పౌలు చేసిన ప్రకటన "పౌలను నేను నా చేతితోనే వందన వచనము వ్రాయుచున్నాను" అనేది వారి ఆత్మీయ స్థితి పట్ల అతని కున్న శ్రద్ధను కనుపర్చడానికేనని అర్థమవుతుంది. చివరిగా, అతడు ఒక శాపాన్ని మరియు ఒక ఆశీర్వాదాన్ని పలికాడు. శాపం "దొంగ అపొస్తలుల" కోసమై యుండ వచ్చును. ఆశీర్వాదం సమస్యలోనున్న సంఘము కొరకై యుంటుంది.

> *ఎవడైనను ప్రభువును ప్రేమింపకుంటే వాడు శపింపబడునుగాక; ప్రభువు వచ్చు చున్నాడు. ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక. క్రీస్తుయేసు నందలి నా ప్రేమ మీ అందరితో ఉండును గాక. ఆమేన్.*
> *1 కొరింథీ. 16:22-24.*

## పాఠం

పౌలు ఆరు భాగాల ప్రామాణిక (పత్రిక విభజనలోని ఆరు భాగాలు) రూపాన్ని 2వ కొరింథీ పత్రికలో ఉపయో గించాడు. సహ-గ్రంథకర్తగా తిమోతి స్థానంలో సొస్తెనేసు భర్తీ చేయబడ్డాడు. విభజనకు కారణమైన విభేదాల గురించి పనిచేయడానికి పౌలు తరపున తిమోతి కొరింథుకు పంపబడ్డాడు (1 కొరింథీ. 4:17; 16:10). పౌలు ఎఫెసు నుండి త్రోయ గుండా మాసిదోనియకు వెళ్లుచుండగా తిమోతి తనకు అప్పగింపబడిన పరిచర్యను ముగించుకొని పౌలుతో కలిసినట్లు స్పష్టం అవుతుంది (2 కొరింథీ. 2:12, 13). ఈ పత్రిక, 1వ కొరింథీ పత్రిక వలె కాక "అకయందంతట నున్న **పరిశుద్ధులకందరికిని**" అని చెప్పబడింది. పౌలును వ్యతిరేకించటానికి ఇతర సంఘాలలో ఉన్న బలహీన సభ్యులను వ్యతిరేకులైన వారు ప్రేరేపించి ఉంటారు.

ప్రామాణిక రూపంలోని నాలుగవ భాగంలో పౌలు ప్రార్థన దేవునికి మరియు యేసుకు స్తుతులతో ప్రారంభమై తర్వాత తన పత్రిక నిర్మాణ ఉపోద్ఘాతంలోనికి ప్రవహిస్తుంది (2 కొరింథీ. 1:3-11). "**కనికరము చూపు తండ్రి సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు.**" అని అతడు దేవుని సంబోధించాడు. ఈ శీర్షిక క్రింద యేసుక్రీస్తు శ్రమ దేవుని ఆదరణ ప్రవహించడానికి జలవాహకము (conduit)గా ఎలా మారిందో తెలియజేసాడు. యేసు శ్రమ వలన అతడు మరియు ఇతర దేవుని సేవకులు ఎలా ఆదరించబడ్డారో అతడు వివరించాడు. తర్వాత అతడు తన సంగతి నొద్దకు వచ్చాడు; పౌలు శ్రమ వలన సంఘం ఆదరణను పొందినది. కాబట్టి "మీరు శ్రమలలో ఏలాగు పాలివారైయున్నారో, అలాగే ఆదరణలోను పాలివారైయున్నారని యెరుగుదుము గనుక మిమ్మును గూర్చిన మా నిరీక్షణ స్థిరమైయున్నది" (2 కొరింథీ. 1:7) అన్నాడు పౌలు. ఇతరుల ఆదరణ కొరకు క్రైస్తవులు శ్రమపడతారు.

తన శ్రమలలో సంఘము పాలివారైయుండాలని అతడు సంఘాన్ని వేడుకున్నాడు, అందును బట్టి ఆదరణ వారి సహవాసం ద్వారా ఇతరులకందరికీ ప్రవహిస్తుంది. శ్రమ లేని చోట దేవుని ఆదరణ ఉండదు, ఇది క్రీస్తునందున్న ఒక జీవ నియమము (2 తిమోతి 3:12; హెబ్రీ. 12:5-8). ఆసియాలో తను పడుతున్న శ్రమను గూర్చి పౌలు సంఘాలకు తెలియజేసాడు మరియు అతడు వారి ప్రార్థనలను కోరాడు. ఈ పత్రికలో తన శ్రమలను గూర్చి అతడు మాట్లాడటం కొనసాగించు చుండగా మనం ఇలా అడగాల్సిన అవసరం ఉంది; అతని ఉద్దేశం ఏమిటి? **"శ్రమ మరియు ఆదరణ"** అనే కలబోసిన తన బోధలో అది కనపడవచ్చు.

2వ భాగంలో "రెండవ కొరింథీ పత్రికలో, అతిశయించుట" అనే మూడవ పాఠంలో పాఠం యొక్క ప్రారంభాన్ని ఒకసారి చూడండి. ఆ పాఠంలో గల మన అభ్యాసం పౌలు శైలిలో "అతిశయం" అనే పద ప్రభావాన్ని విచారించడమే. పౌలు యొక్క "ఆలోచనా సరళి"ని ఒక విశాల దృష్టిలో పట్టుకోవడమే ఆ పాఠం యొక్క ఉద్దేశం. 2వ కొరింథీ పత్రిక యొక్క ముఖ్య భాగం 1:12 నుండి 7:16 వరకు. ఇది కొంత గొప్ప వేదాంతం పొందుపర్చబడిన దానితో పౌలుకు మరియు సంఘానికి ఉన్న సంబంధాన్ని గూర్చిన ఉద్రేక పూరిత కథ. మనం మన మనస్సుతోను హృదయంతోను ఈ నాటకంలోనికి ప్రవేశించాలి.

1:12-24లో కొరింథుకు రావాలనే తన అసలైన ప్రణాళికను గూర్చి తన మనస్సును మార్చుకున్నాడని పౌలు ఒప్పుకున్నాడు. అతని క్లుప్త కారణం ఇలా ఉంది; "మీయందు కనికరము కలిగినందున నేను మరల కొరింథునకు రాలేదు." 23వ.లో మన ప్రశ్న ఏమిటంటే "ఏ విషయంలో వారియందు అతనికి కనికరం కలిగింది?" పాఠ్యాంశాన్ని ప్రశ్నలు అడగటం బైబిలు అభ్యాస సూత్రాలలో ఒక భాగం.

2:1-12లో "మరియు నేను దుఃఖముతో మీ యొద్దకు తిరిగిరానని నా మట్టుకు నేను నిశ్చయించుకొంటిని." కొంతమంది దీని సారాంశాన్ని ఇలా అనువదించారు, "నేను వస్తానని చెప్పినట్లుగా నేను రాలేదు ఎందుకంటే నేను మీతో కలిసి దుఃఖమును అనుభవించాలని కోరుకోలేదు." అదలా ఉంచితే, అతడొకసారి దర్శించాడు మరియు అతడు అక్కడ ఉండగా వారినిలా హెచ్చరించాడు; "మునుపటి నుండి పాపము చేయుచుండిన వారికిని మిగిలిన వారికందరి కిని ముందుగా తెలియజేయునదేమనగా, నేను తిరిగి వచ్చిన యెడల కనికరము చూపను" (2 కొరింథీ. 13:2). లూకా ఈ ప్రయాణాన్ని నమోదు చేయలేదు. బహుశ పౌలు వేసిన ప్రణాళికలో ఉన్న ఖాళీ సమయంలోని ప్రయాణం దానికి సరిపడి ఉండక పోవచ్చు; కాబట్టి, పౌలు ఒకే నోటితో "అవునని కాదని' చెప్పుచూ అపరాధి అయ్యాడని కొంత మంది సభ్యులు చెప్పుకున్నారు (2 కొరింథీ. 1:17). అతడు ఒకటవ అధ్యాయంలో ఈ మాటల్ని ఖండించాడు.

అతడొక పత్రికను వ్రాసాడు:

"నేను వచ్చినప్పుడు ఎవరి వలన నేను సంతోషము పొందతగినదో, వారి వలన నాకు దుఃఖము కలుగకుండవలెనని యీ సంగతి మీకు వ్రాసితిని" (2 కొరింథీ. 2:3).

"... మీకు దుఃఖము కలుగవలెనని కాదు గాని, మీ యెడల నాకు కలిగియున్న అత్యధికమైన ప్రేమను మీరు తెలిసికొనవలెనని," (4వ). పౌలు 1వ కొరింథీ పత్రికను సూచించనంత వరకూ ఈ పత్రిక సారాంశం బైబిలునందు నమోదు చేయబడలేదని అర్థమగుచున్నది.

ఒక సభ్యుడు పాపం చేసాడు మరియు సంఘానికి దుఃఖం కలిగించాడు కాని అతడు మారుమనస్సు పొందాడు. సంఘము అతడ్ని తమ సహవాసంలోకి తిరిగి అంగీకరించలేదు (2 కొరింథీ. 2:5-8). ఈ వ్యక్తి మారుమనస్సు పొందాడని పౌలుకు ఏదో విధంగా తెలిసింది, బహుశ రెండవ పర్యటనలో అతడు దీనిని గూర్చి తెలుసుకొని యుంటాడు. అతడు ఎనిమిదవ వచనంలో వారిని "కావున వాని యెడల మీ ప్రేమను స్థిరపరచవలెనని" బ్రతిమిలాడెను. తర్వాత అతడు ఇలా వ్రాసాడు; "మీరన్ని విషయ ములయందు విధేయులైయున్నారేమో అని మీ యోగ్యత తెలిసికొనుటకే గదా పూర్వము వ్రాసితిని" (9వ). మూడు మరియు నాలుగు వచనాలలో అతడు వ్రాసిన దానిలో ఒకవేళ ఇదొక భాగమైతే, ఇదంతయు మూడో పత్రికకు సంబంధించి నట్లుగా కనబడుతుంది. అయినప్పటికినీ, మూడు మరియు నాలుగు వచనాలు 1వ కొరింథీ పత్రికను సూచించగలవు, తొమ్మిదవ వచనం మూడో పత్రికకు సంబంధించినదై యుండగలదు (2వ). కొరింథీ పత్రిక సారాంశాన్ని మనం చదివే విధానాన్ని అది నిజంగా మార్చదు.

మనకు తెలిసింది ఏమిటంటే ఒక సభ్యుడు మారుమనస్సు పొందాడు కాని అతడ్ని సంఘము తమ సహవాసంలోకి తిరిగి చేర్చుకోలేదని ఏదో ఒకలా పౌలు తెలుసుకున్నాడు. అతడు తొమ్మిదవ వచనంలో చెప్పిందే 5-11 వచనాలలో ఉన్న ఆలోచన (పేరాగ్రాఫ్)లో ఉంది. ఈ ఆలోచన సారాంశం 1వ కొరింథీ పత్రికలో కనుగొనబడలేదు. కాబట్టి, ఇది బైబిలులో మనం కనుగొనని ఒక క్రొత్త పత్రిక యొక్క భాగము. అతడు వ్రాయటానికి కారణం ఏమిటంటే వారు "విధేయులై యున్నారేమో" అని తెలుసుకొనుటకే వ్రాసాడు.

పౌలు తన రెండవ పర్యటన చేసినప్పుడు, వారు తమ పాపమును బట్టి మారుమనస్సు పొందాలని కొంత మంది సంఘసభ్యులను హెచ్చరించుట కొరకు, అతడు తాను అపొస్తలునిగా తన అధికారమును బట్టి సంఘానికి ఒక విన్నపం చేసాడని, మనం ప్రయత్నపూర్వకముగా ఊహించ వచ్చును. ఆ విన్నపం ఏమిటి? 2వ కొరింథీ పత్రిక యొక్క మన అభ్యాసంలో మనం దానిని చూస్తాం, "అట్టివానికి మీలో ఎక్కువ మంది వలన కలిగిన యీ శిక్షయే చాలును గనుక మీరిక వానిని శిక్షింపక క్షమించి ఆదరించుట మంచిది" అని అతడు అన్నాడు. మర్మమైయున్న (మూడవ) పత్రికలో అతడు చేసిన విన్నపాన్ని ఇది తిరిగి చెప్పటమా? ప్రస్ఫుటంగా ఇది చాలా విసుగుదల

పుట్టించే పత్రిక ఎందుకంటే అతడు ఇలా వ్రాసాడు; "నేను వ్రాసిన పత్రిక వలన మిమ్మును దుఃఖ పెట్టినందున విచారపడను; నాకు విచారము కలిగినను ఆ పత్రిక మిమ్మును స్వల్ప కాలము మట్టుకే దుఃఖపెట్టెనని తెలిసికొనియున్నాను. మీరు దుఃఖపడితిరని సంతోషించుట లేదుగాని మీరు దుఃఖపడి మారుమనస్సు పొందితిరని యిప్పుడు సంతోషించుచున్నాను" (2 కొరింథీ. 7:8, 9). తీతు మాసిదోనియాకు వచ్చిన తర్వాత వారు మారుమనస్సు పొందారని అతడు తెలుసు కున్నాడు. చివరిగా, పత్రికను వ్రాయటానికి పౌలుకుగల లోతైన అభిప్రాయమును మనం తెలుసుకున్నాం:

> *నేను మీకు వ్రాసినను ఆ దుష్కార్యము చేసినవాని నిమిత్తము వ్రాయలేదు; వాని వలన అన్యాయము పొందినవాని నిమిత్తమైనను వ్రాయలేదు; మా యెడల మీకున్న ఆసక్తి దేవుని యెదుట మీ మధ్య బాహాటమగుటకే వ్రాసితిని. ఇందుచేత మేము ఆదరింపబడితిమి. 2 కొరింథీ. 7:12, 13.*

పౌలు యొక్క రెండవ పర్యటన గురించి గాని తన మూడవ పత్రికను గురించి గాని మనకెన్నటికీ వివరాలు తెలియకపోవచ్చును. కొరింథీ పత్రికల **భావం** ఏమిటో సరిగా చదివి అర్థం చేసుకొనుట మనకు అవసరమైనట్లయితే, అతడు వివరాలను ఇచ్చియుండేవాడు. అయితే కొరింథీయులకు వివరాలు తెలుసని మనం గట్టిగా నమ్మవచ్చు.

మనకు తెలిసిందేమిటంటే పౌలు ఘనత ప్రమాదంలో ఉంది. పౌలు అధికారానికి అపకీర్తి కలిగించి అతని విన్నపానికి అవిధేయత చూపించడానికి సంఘాన్ని గనుక వ్యతిరేకులైన వారు కదిలించగలిగియుంటే, వారు సంఘానికి ఎంతో ఆత్మీయ నష్టం కలిగించేవారు. వారు తమ పాపం నిమిత్తం మారు మనస్సు పొందారు మరియు అకయనందున్న దేవుని ఆలయం స్థిరముగా నిలిచింది. యుగాలు తరబడి క్రైస్తవులు అదే స్థానాన్ని పట్టుకొనియుండలేదు. కొరింథులోని సంఘం విభజింప బడుతుందని క్లోయె ఇంటివారు నుండి పౌలు సమాచారం అందుకున్నప్పుడు అతడు ప్రకటిస్తున్న చోట ఎఫెసులో వారు విఫలమైయుండవచ్చు (1 కొరింథీ. 1:11; అపొ. కార్య. 20:28, 29; 1 తిమోతి 1:3, 4; ప్రకటన 2:4, 5).

అయితే దేవుని సంఘమైన దేవుని ఆలయమెక్కడ? ఇది లేఖనాలయొక్క అధికారాన్ని దేవుని జ్ఞానంగా గౌరవించిన చోట ఉంది. కొరింథులో పౌలు, పరిశుద్ధాత్మ వలన తనకివ్వబడిన లేఖనాల అధికారం కోసం నిలబడ్డాడు. వారికి క్రొత్త నిబంధన లేఖనాలు లేవు. ప్రతిఫలంగా, అతడు గనుక తెలియజేయకపోతే వారు మనుష్య జ్ఞానం తప్ప ఇంకేమీ కలిగియుండేవారు కారు. కాబట్టి నేటి క్రైస్తవ ప్రపంచంలో క్రొత్తదనం ఏమిటి?

పైన చెప్పబడినదంతా చేయటానికి మనం సమయాన్ని మరియు శక్తిని ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏమిటి? 2వ కొరింథీ పత్రికలోని మొదటి ఏడు అధ్యాయాలలో ఉన్న నాటకమును ఏర్పరచింది ఈ విషయాలే! ఒక పత్రికను చదవడానికున్న మొదటి నియమం ఏమిటంటే ఆ పత్రిక పొందిన చోట ఏం జరుగుతుందో అర్థం చేసుకోవడమే. "మీ యెడల మా అంతఃకరణము సంకుచితమై యుండలేదుగాని మీ అంతఃకరణమే సంకుచితమై యున్నది." 2 కొరింథీ. 6:12 అని పౌలు ఎందుకు చెప్పాడు? అతడు "నిండు శ్రమతోను మనోవేదనతోను ఎంతో కన్నీరు విడుచుచు" ఎందుకు వ్రాసాడు? ఈ పత్రికలో ముందుకు వెళ్ళడానికి సరిపడినంత ఇప్పుడు మనకు తెలుసు.

2:13-17. పౌలు తన పత్రిక పట్ల సంఘం యొక్క స్పంధన ఏమిటో చూడమని తీతును పంపాడు. అతడు తీతును త్రోయలో కనుగొనలేదు గనుక అతడు మాసిదోనియకు వెళ్లాడు. బహుశ అతడు అక్కడ నుండే 2వ కొరింథీ పత్రికను వ్రాసి యుంటాడు. ఒక్క మనిషి కాకుండా సంఘమంతయు మారుమనస్సు పొందారనే శుభవార్తతో తీతు వచ్చాడు. " ఆ కార్యమును గూర్చి సమస్త విషయములోను మీరు నిర్దోషులై యున్నారని ఋజువు పరచుకొంటిరి" (2 కొరింథీ. 7:11) అని వినుటకు పౌలు చాలా ఆశపడ్డాడు.

ఈ ఏడు అధ్యాయాలలో ఉన్న పౌలు శైలి యొక్క ఆవశ్యకతను మనం పరిగణిద్దాం. అతడు తాను మాసిదోనియకు వెళ్తునట్లు సంఘానికి తెలియపర్చాడు ఎందుకంటే అతడు త్రోయలో తీతును కనుగొనలేదు (2 కొరింథీ. 2:12). అతడు మొదట శుభవార్తతో వచ్చినప్పుడు ఒకవేళ తీతు గనుక పౌలును త్రోయలో గాని లేదా మాసిదోనియలో గాని కలిసుంటే, ఈ నాటకం అంతా 2వ కొరింథీ పత్రిక నుండి తొలగించబడియుండేది. మరొక ఆలోచన, తీతు వచ్చినప్పుడు, పౌలు తాను వ్రాసిన దానిని చింపివేసి, ఎనిమిదో అధ్యాయంతో ప్రారంభమయ్యే ఒక క్రొత్త పత్రికను ఎందుకు వ్రాసియుండకూడదు? మొదటి ఏడు అధ్యాయాలలో చాలా బరువైన నాటకంతో ఎందుకు ఇబ్బంది పెట్టాలి?

అతడు అలా పత్రికను ప్రారంభించలేదు. ఎందుకని? తీతు రానంత వరకూ అతడు పత్రిక వ్రాయలేదని మనం ఊహిద్దాము. బహుశా అతడు చెప్పాలని కోరుకుంటున్న కొన్ని విషయాలను అతడు కలిగియున్నాడు మరియు అతడు అవి చెప్పబడునట్లు ఈ శైలిని ఎంచుకున్నాడు. మూడవ అధ్యాయం మొదలుకొని ఆరవ అధ్యాయం వరకూ పౌలు ఏమి వ్రాసాడో అది మనుష్యుల జ్ఞానాన్ని గూర్చి అతిశయించు తీవ్ర సమస్య వైపు త్రిప్పబడినది. ఇది క్రీస్తు శరీరంలో విభజనకు దారి తీసింది.

మోషేను మరియు ధర్మశాస్త్రమును బోధించిన ప్రజలను గూర్చి అతడు మాట్లాడినట్లు మనం గమనిస్తాం (2 కొరింథీ. 3:13-16). ఇది యూదా దొంగ అపొస్తలుల పనియైయుండగలదు. నాలుగు మరియు ఐదు అధ్యాయాలలో అతడు "అంతరంగ/బాహ్యపురుషుడు" మధ్య స్పష్టమైన

భేదాన్ని చూపిస్తున్నాడు. మానవాళిని సృజించిన (make up) దేవుని గూర్చిన వాస్తవం బాహ్య పురుషుని విన్యాసాలను గూర్చిన ప్రపంచ అతిశయపు "నోటిని మూసివేస్తుంది." బాబోయ్, అతడు ఆరున్నర అడుగుల ఎత్తున్నాడు; సందేహం లేదు, పొడవాటి కాళ్లు గల ఈమె తప్పకుండా మిస్ ఇండియా కిరీటాన్ని స్వంతం చేసుకుంటుంది! అని కొందరాశ్చర్యపడుట మనం వింటాము. దయచేసి 1 యోహాను 2:15-17 చదవండి. పైపైన కన్పించేది "కృశించి పోయేదైతే," వాటి విషయమై ఎవరైనా ఎందుకు అతిశయపడుతున్నారు? (2 కొరింథీ. 4:16).

నాటకం సంఘ లాభం కోసమైయుండవచ్చు. ఒకవేళ తీతు రాకపోయినట్లైతే పౌలు వ్రాయడం ద్వారా నాటకాన్ని సజీవంగా ఉంచేవాడు. ఒత్తిడి నింపబడిన ఈ అధ్యాయాలలో అతడు గొప్ప వేదాంతము మరియు నైతికతలను గూర్చి చాలా పొందుపర్చాడు. ఇది "గ్రంథకర్త శైలి" అనే శీర్షిక క్రింద అర్థం చేసుకొనబడుతుంది. అతడు ఇదే శైలిని 1వ థెస్సలొనీకయ పత్రికలో ఉపయోగించాడు.

2 కొరింథీ. 7:5-16. తీతు అందించిన సమాచారాన్ని బట్టి పౌలు ఆదరించ బడ్డాడు. పౌలు మరియు సంఘ శ్రమను దేవుని ఆదరణ వెంబడించింది (2 కొరింథీ. 1:7). అతడు తన పత్రికలో ఇలా చెప్పడంతో ఈ భాగాన్ని ముగిస్తున్నాడు; "మీ వలన నాకు ధైర్యము కలుగుచున్నది గనుక సంతోషించుచున్నాను." అయినను, అతడు ఈ పత్రిక వ్రాసిన సమయంలో అకయ సంఘంలో నున్న పాపులందరూ మారుమనస్సు పొందలేదని అతడు ఇంకా వారిని గూర్చి శ్రద్ధ కలిగియున్నాడు (2 కొరింథీ. 13:2). "పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయును" (1 కొరింథీ. 5:6) అనేది దేవుని జ్ఞానము.

అలాగే, యెరూషలేము పరిశుద్ధుల కొరకైన వారి చందా కార్యక్రమం అకయలో వెనుక పడుతూ ఉండవచ్చు (2 కొరింథీ. 8:10-12). 2వ కొరింథీ పత్రిక యొక్క పౌలు నిర్మాణంలోని రెండవ భాగం ఎనిమిది మరియు తొమ్మిది అధ్యాయాలు. ఇది యెరూషలేములో నున్న పరిశుద్ధుల కొరకైన చందా విషయమైయున్నది (1 కొరింథీ. 16:1). వివిధ ప్రాంతాలలోని సంఘాల తరపున ప్రతినిధులుగా వచ్చిన వారితో పాటు పౌలు తన మూడవ సువార్త ప్రయాణం చివరిలో ఈ చందాను వారికిచ్చాడు (అపొ. కార్య. 20:1-6; 21:7). తీతు ఈ విషయం కొరకు అకయలోని సంఘాలతో పని చేసాడు (2 కొరింథీ. 8:6). పౌలు తీతును మరియు బాగా తెలిసిన మరొక సహోదరుడ్ని కార్యక్రమాన్ని ముగించడానికి కొరింథీ ప్రాంతానికి వెనక్కి పంపించాడు (2 కొరింథీ. 8:16-24).

2వ కొరింథీ పత్రిక యొక్క నిర్మాణంలోని చివరి భాగమే చివరి నాలుగు అధ్యాయాలు. దయచేసి "మీరు, మేము, వారు" అనే చార్ట్‌ను 1వ భాగం, 3వ పాఠంలో మరియొకసారి చూడండి. నాలుగు అధ్యాయాలలో ఉన్న సారాంశమంతటికి ఇది తప్పకుండా ఒక సంక్షిప్త వర్ణనవలె పనిచేయాలి. బైబిలు బయట ఉన్న ఒక పత్రికను మనం చదివే రీతిగానే మనం బైబిల్లో ఉన్న పత్రికలను చదువుతాం. మనం అదే పద్ధతిలో పత్రికలను చదువుతాం. వాటిని చివరి వరకు మనం అలాగే చదువుతాం. సగం పత్రికలు ఎక్కడా లేవు. మన కిష్టమొచ్చిన చోట నుండి మనం ప్రారంభించము. మనం ప్రారంభంలోనే ముగింపును చూస్తాం. కొరింథీ వరుస పత్రికలు కాకుండా క్రొత్త నిబంధనలో మరే ఇతర పత్రిక ప్రారంభం నుండి ముగింపు వరకు చదవడం ప్రాముఖ్యము కాదు.

సంఘసభ్యులు వారి ఆత్మీయ ఎదుగుదల విషయంలో చాలా తక్కువవారై యున్నారు. పౌలుకు అపఖ్యాతిని కలిగించటానికి చార్టులో ఉన్న "వారు" అనే ప్రజలు "మీరు" అనే ప్రజల బలహీనతలను తమకు లాభంగా మలుచుకుంటున్నారు. సంఘం యొక్క డబ్బును మరియు మెప్పును పొందడమే వారి ఉద్దేశమైయుండవచ్చును (2 కొరింథీ. 2:17; 11:20, 21). తమ లక్ష్యాలను సంపూర్తి చేయు నిమిత్తం వారు అపొస్తలుడైన పౌలుకు అపఖ్యాతిని కలిగించాల్సిన అవసరమున్నది. కొరింథీ పత్రికలన్నిటిని సరిగా చదవటానికి వారికి సహాయం చేయునట్లు చివరి నాలుగు అధ్యాయాలలో కొరింథీయుల కోసం పౌలు **తెలియజేసింది** (uncovered) ఏమిటో మనం అర్థం చేసుకోవాలి. మనకు కూడా అదే సమాచారం అవసరం. ఇది అత్యల్పమైన వ్యత్యాసం, గ్రహించగల (nuance) సమాచారం. ఇది రంగు కలిపింది. దీనికి సూక్ష్మగుణం ఉంది, కాని అంధవికార రూపంలో ఉంది.

మనం మన వివరణాత్మక పనిని జరిగించాము. అంటే పౌలు పత్రికలు స్వీకరించ బడిన చోట ఏం జరుగుతుందో అర్థం చేసుకున్నాం. వారికి ఆత్మీయ ఎదుగుదల సమస్య ఉన్నదని మనం అర్థం చేసుకున్నాము. వారు తమ సమస్యలను పరిష్కరించు కోవటానికి వారేమి చేయాలని పౌలు చెప్పాడో మనకు కొంత ఆలోచన ఉంది. 2వ భాగం, 3వ పాఠంలో గ్రంథకర్త ఉపయోగించిన సాంకేతిక పదం "అతిశయం" అనే దానిని పరిశీలించాము. మనం గ్రంథకర్త శైలిని పరిశీలించుచుంటిమి. 2వ భాగం, 4 మరియు 5 పాఠాలలో మనం అతని శైలితో లేదా అతని ఆలోచనా సరళితో పని చేయడం కొనసాగించాం.

క్రైస్తవ వేదాంతములు, నైతికతలు మరియు అభ్యాసములను గూర్చి గ్రహీతలు అర్థం చేసుకున్న సమస్తాన్ని మనం అర్థం చేసుకొనియుంటే, ఈ లేఖనాల భావమేంటో గ్రహించునట్లు కొరింథీ పత్రికలను చదవడానికి మనం సిద్ధంగా ఉన్నట్లు. అతడు నమ్మిన సంగతులు గ్రహీతలకు తెలుసని నమ్మాడు గనుక ఒక వేళ మనం ఆ అంశాలను అర్థం చేసుకోకపోయినట్లయితే, మనం ఇంటి దగ్గర కొంత పని (home work) చేయాల్సి ఉంటుంది. అవి వారికి ఎలాంటి భావాన్నిస్తాయో

మనకు కొంత తెలుసు, ఇప్పుడు అవి మనకు ఏం భావాన్నిస్తాయో అర్థం చేసుకోవాలని కోరుతున్నాము. ఈ మిగిలిన అభ్యాసంలో అదే మన ఉద్దేశం.

## చర్చ కోసం ప్రశ్నలు

1. మృతుల పునరుత్థానాన్ని గూర్చిన తప్పుడు సిద్ధాంతాన్ని 1 కొరింథీ. 15:1-11లో ఉన్న లేఖన భాగం ఎదిరించడానికి పనిచేయగలుగు ఒక విధానం వివరించండి.
2. సంఘాన్ని ఆజ్ఞాపించడానికున్న పౌలు అధికారాన్ని ప్రశ్నించిన వారిని పైన చెప్పిన లేఖనం ఎలా ఎదిరిస్తుంది?
3. 2వ కొరింథీ పత్రిక నిర్మాణంలోనికి పౌలు ప్రారంభ ప్రార్థన ప్రవహిస్తుండగా అతడు వృద్ధిపరచిన "రెండు పదాల సముదాయం" ఏమిటి? ఈ చర్చలో అతని గురి ఏమిటి?
4. 2వ కొరింథీ పత్రిక ఒకటవ అధ్యాయం నుండి ఏడవ అధ్యాయం వరకు ఉన్న లేఖన భాగం ఈ పత్రికకు ఒక భావాన్ని రూపొందిస్తున్నప్పటికినీ, మనం దీనిని ఒక నాటకముగానే ఎందుకు చదవాలి?
5. నాటకమును ఏర్పరిచే ఒక అంశాన్ని వివరించండి.
6. పౌలు కొరింథుకు రెండవ సారి వచ్చే సమయంలో అతడు చెప్పిన ఒక మాటను తెలియజేయండి.
7. అకయలోనున్న సంఘంలోని ఒక సభ్యుడు తన పాపం విషయంలో మారుమనస్సు నొందాడు కాని సంఘం అతడ్ని తమ సహవాసంలోనికి చేర్చుకోలేదని పౌలు ఎలా తెలిసికొనియుంటాడు?
8. అకయనందున్న సంఘానికి పౌలు వ్రాసిన మూడవ పత్రిక యొక్క అధిగమించు ఉద్దేశం ఏమిటి?
9. 2వ కొరింథీ పత్రికలోని మొదటి ఏడు అధ్యాయాల సందర్భంలో పౌలు, సంఘం ఏమి చేయాలని వారికి సూచించాడో వాటిని సంఘం తప్పక చేయాల్సిన ప్రాముఖ్యత ఏమిటి?
10. ఈ నాటకములో తీతు పాత్ర ఏమిటి? 2వ కొరింథీ పత్రికలో అతడు పోషించిన మరొక పాత్ర ఏమిటి?
11. కొరింథీయులు పౌలు విన్నపాలకు విధేయత చూపారని అతడు తెలుసుకున్న తర్వాత తన పత్రికను మరలా తిరిగి వ్రాయలేదని చెప్పడం కోసం సాధ్యమగు వివరణ ఏమిటి?
12. వెనుకబడిపోతున్న కార్యక్రమం ఒకటుంది, పౌలు తన పత్రికలోని రెండవ భాగంలో ఆ విషయం నిమిత్తమై ప్రోత్సహించాడు. ఆ కార్యక్రమం పేరు ఏమిటి?
13. కొరింథుకు పౌలు వ్రాసిన పత్రికలన్నిటిని చదవడం కోసం మన సిద్ధపాటులో 2వ కొరింథీ పత్రిక యొక్క చివరి నాలుగు అధ్యాయాలను చదవడం ఎందుకని చాలా ప్రాముఖ్యం?
14. పౌలు ఈ పత్రికలలో ప్రస్తావించిన సిద్ధాంతాలు సంఘం అర్థంచేసుకుందని అతడు తలంచాడు గనుక వాటిని వివరించలేదు, అవేమిటో మనకు తెలియకపోతే మనం ఏం చేయాలి?
15. ఒక లేఖన భాగం యొక్క అర్థాన్ని గాని భావాన్ని గాని మనం దృఢపరచుకోవడానికి ప్రయత్నించే ముందు మనం ఎల్లప్పుడూ తప్పక చేయాల్సిన పని ఏమిటి?